THARANGALU DAILY NEWS

శుక్రవారం, 04 సెప్టెంబర్ . 2026

జాతీయ దిన పత్రిక

తరంగాలు

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన రాష్ట్ర నాయకులు వాకిటి అనంతరెడ్డి

**యాదాద్రి భువనగిరి జిల్లా ఆర్ సి సెప్టెంబర్ 3 తరంగాలు** వలిగొండ మండల పరిధిలో



అరూర్ గ్రామానికి చెందిన కొప్పుల శంకర్ గౌడ్ ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాని పరమర్శించి రాష్ట్ర నాయకులు వాకిటి అనంతరెడ్డి 5 వేల రూపాయలు,ఉప సర్పంచ్ గొడ్డటి సత్యం 5 వేల రూపాయలు,గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర నరసింహ యాదవ్ 5 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో వార్డ్ నెంబర్ వేముల అనిల్, మత్స్యగిరి గుట్ట ధర్మకర్త దామర అంజయ్య, శివాజీ యూనియన్ అధ్యక్షులు బత్తిని కర్ణ గౌడ్,కాంగ్రెస్ నాయకులు బండారు మైపాల్ రెడ్డి, చిలకమర్రి ఉపేందర్, ఎలిమినేటి పెంటయ్య, కొప్పుల దాసు,ఎర్ర గుట్ట , శ్రీనివాస్,లోతుకుంట లక్ష్మణ్, నల్ల రాములు, బత్తిని కిష్టయ్య,యూత్ అధ్యక్షులు ఎర్ర సాయి గౌడ్,ఉపాధ్యక్షులు పాక మహేష్,సోషల్ మీడియా బుర్ర శ్రీకర్ యాదవ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ ప్రతిపక్ష హోదాకి, ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలి

**యాదాద్రి భువనగిరి జిల్లా ఆర్సి సెప్టెంబర్ 3 తరంగాలు** వలిగొండ మండల




కేంద్రంలో గురువారం

మాజీ ముఖ్యమంత్రి ప్రస్తుత ఎమ్మెల్యే కెసిఆర్ తన ప్రతిపక్ష హోదాకి ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ మండల కాంగ్రెస్ పార్టీ,యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు బత్తిని సహదేవ్,పట్టణ అధ్యక్షుడు పోలేపాక జానకి రాములు మాట్లాడుతూ మాజీ సీఎం కేసీఆర్ ఎమ్మెల్యేగా గెలిచి ప్రతిపక్ష హోదాను కలిగి ఉండి అసెంబ్లీకి రాకుండా ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నాడని అటువంటి వ్యక్తి తన పదవికి రాజీనామా చేయాలని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నో సంక్షేమ పథకాలను ప్రజలకు అందించిందని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు వాకిటి అనంతరెడ్డి, జక్కజంగారెడ్డి,సత్తిరెడ్డి సాయి,వరుణ్,కాసుల వెంకన్న,రవీంద్ర, వివిధ గ్రామాల సర్పంచులు, గ్రామ శాఖ అధ్యక్షులు,యువకులు, ప్రజాప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో గ్రామదేవతలకు బోనాలు


**యాదాద్రి భువనగిరి జిల్లా ఆర్సి సెప్టెంబర్ 3 తరంగాలు వలిగొండ** మండల పరిధిలోని అరూరు గ్రామంలో గ్రామదేవతలకు మహిళల బోనాలు తీసుకొని కుల్ల వద్దకు వెళ్లి అమ్మవార్లకు వడ బియ్యం మొక్కులు, చెల్లించి,దప్పు చప్పుళ్లతో శిగాలు ఊపుకుంటూ బోనాల పండుగ జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,నాయకులు, మహిళలు,యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతులను దఘా చేసిన ప్రభుత్వానికి తగిన బుద్ది చెప్పాలి



**యాదాద్రి భువనగిరి జిల్లా ఆర్సి సెప్టెంబర్ 3 తరంగాలు** వలిగొండ మండల కేంద్రంలో గురువారం రైతులను వంచించి దఘా చేసిన రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ది చెప్పాలని బిఆర్ఎస్ సీనియర్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర రెడ్డి,మాజీ శాసన సభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి లు అన్నారు. గురువారం బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు 2వ రోజు మండల కేంద్రంలో మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో వారు పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ముందు అమలు కాని హామీలు ఇచ్చి రైతులను,ప్రజలను మోసం చేశారని, రైతుకు రుణమాఫీ,రైతుబంధు, రైతుబీమా,రైతులు పండించిన దాన్యానికి మద్దతూ ధరతో పాటు బోనస్,ఎరువులు కొనడానికి యూపు దాని వల్ల రైతులు ఎంతో ఇబ్బందులు ఎదురుకుంటున్నారని, మహిళలకు కళ్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం,నెలకు 2500, యువతకు నిరుద్యోగ భృతి,ఇది సక్రమశీగా అమలు చేయలేదని అన్నారు. రైతుల, ప్రజలను మోసగించిన ప్రభుత్వానికి తగిన బుద్ది చెప్పే రోజులు దగ్గరలో ఉన్నాయని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ చైర్మెన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి,మండల అధ్యక్షుడు తుమ్మల వెంకట్ రెడ్డి,జిల్లా నాయకులు మొగుళ్ళ శ్రీనివాస్,సర్పంచుల ఫోరం మండల అధ్యక్షురాలు పనుమటి మమతా నరేందర్ రెడ్డి, మాజీ మత్స్యగిరి గుట్ట చైర్మన్ ముద్దసాని కిరణ్ రెడ్డి,ఎంపీటీసీ పలుసం రమేష్,మాజీ పిఎసిఎస్ చైర్మన్ సురకంటి వెంకట్ రెడ్డి,మర్రి వెంకటేశం, బొల్లారశీ జాంగిర్,ఎండి అఫ్రోజ్,పబ్బు స్వామి వివిధ గ్రామాల సర్పంచులు,మాజీ ఎంపిటిసి లు, నాయకులు,కార్యకర్తల్ను తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పుగల్ రిజర్వాయర్ నుంచి సాగునీరు విడుదల చేయాలని బి ఆర్ యస్ రైతు గర్జన





**జఫర్‌గఢ్ ప్రతినిధి, సెప్టెంబర్ 3,(తరంగాలు)** మండలంలోని ఉప్పుగల్ గ్రామం లో రైతు గర్జన పల్లెపాటి జయపాల్ రెడ్డి జఫర్గఢ్ మండల అధ్యక్షులు, నాయిని నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో రిజర్వాయర్ బండ్ వద్ద బి ఆర్ యస్ ఆధ్వర్యంలో రైతు గర్జన ధర్నా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఉప్పుగల్ రిజర్వాయర్ నుంచి రైతుల సాగు అవసరాలకు వెంటనే నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ రైతులు, బి ఆర్ యస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కడియం శ్రీహరి, వరంగల్ ఎంపీ కడియం కావ్య లపై నిరసన వ్యక్తం చేస్తూ పిండప్రదానం కార్యక్రమం నిర్వహించారు.అనంతరం ఉప్పుగల్ రిజర్వాయర్ కాలువ కట్ట వెంట పాదయాత్రగా రైతు సదస్సు ప్రాంగణానికి చేరుకున్నారు. అక్కడ రైతు సమస్యలు, సాగునీటి అవసరాలపై నాయకులు రైతులు తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ తొలి ఉప ముఖ్యమంత్రి డాక్టర్ తాటికొండ రాజయ్య , నాగూర్ల వెంకన్న ముఖ్య అతిథులుగా వచ్చారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పెంతలా రాజ్ కుమార్,మాజీ రైతు కోఆర్డినేటర్ కడార్ శంకర్ యారా సోమిరెడ్డి, గోలి కవితా రెడ్డి, కె. రాజినీకాంత్, నజీర్, నరేష్ గౌడ్, ఉపసర్పంచ్లు కొత్వాల్ కుమార్,మనోహర్, పినిట్టి విజయ్ కుమార్,బత్తుల రాజన్ బాబు, మరేడుపాక రామాదేవి, నాగపురి పావని, శీలం శ్యామ్, ఎండి జబ్బార్ లతీఫ్, నక్కా ప్రవీణ్ కుమార్ తో పాటు బి ఆర్ యస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, రైతులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## ఎసిబి వలలో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్

- పోడు రైతు నుండి రూ 30 వేలు డిమాండ్ చేసిన ఫారెస్ట్ బీట్ అధికారి
- రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న ఏసీబీ డి ఎస్పీ వై. రమేష్



**ఇల్లందు ప్రతినిధి, సెప్టెంబర్ 3, ( తరంగాలు):** ఆళ్లపల్లి మండలం, రామానుజగూడెం గ్రామం లో మధ్యవర్తి ద్వారా రూ 30 వేలు లంచం తీసుకుం టుఉండగా అటవీ శాఖ బీట్ అధికారి తో సహా ఇద్దర్ని ఏసీబీ డిఎస్పీ వై. రమేష్ రెడ్ హ్యాండె డ్ గా పట్టుకున్నారు. ఏసీబీ డిఎస్పీ మాట్లాడుతూ,ఫారెస్ట్ బీట్ అధికారి బానోత్ రవికు మార్ , (కాచనపల్లి) ఇంచార్జి రామానుజ గూడెంలో ఓ రైతుకు చెందిన పోడు భూమి నుండి, ట్రెంచ్ కొట్టకుండా ఉండేందుకు రూ 30 వేలు డిమాండ్ చేసి,ఆయన ఏజెంట్ సాదిక్ ఇంటి వద్ద 30 వేలు లంచం తీసుకుంటుఉండగా అదుపులోకి తీసుకున్నామని, ఈ ఏడాది లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అటవీ శాఖ లో ఇది నాలుగో అవినీతి కేసు అని తెలిపారు.

## దోమల నివారణకు చర్యలు

**వర్ధన్నపేట ప్రతినిధి, సెప్టెంబర్ 3,(తరంగాలు):**మండలం లోని బండౌతపురం గ్రామంలో వర్షాకాలంలో దోమల బెడద నివారణకు పంచాయతీ ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు.ప్రధాన నివారణ చర్యలుఫాగింగ్ పిచికారీ దోమల వృద్ధిని అరికట్టడానికి కాలనీలు నాలా ప్రాంతాల్లో దోమల మందు (ఫాగింగ్), స్ప్రేయింగ్ చేస్తున్నారు.ఆయిల్ బాల్స్ డ్రైనేజీలు, మురుగునీటి కాల్వల్లో లార్వా (దోమల గుడ్లు/పిల్లలు) పెరగకుండా ఆయిల్ బాల్స్ నూనె ఉండలు వేస్తున్నారు.ఈ కార్యక్రమం లో సర్పంచ్ దశరదం,ఉపసర్పంచ్ సుకన్య,వార్డుమెంబర్స్, వంశీ, మస్తాన్,అశోక్,అజీమ్,విజయ్, నిర్మల, సుప్రియ, కళ్యాణి, రజిత, గ్రామపంచాయతి సిబ్బంది రాజేందర్, నాగరాజు, కేదారి తదితరులు పాల్గొన్నారు.



# ముగిసిన జఫర్గడ్ మండల ఎస్ జి ఎఫ్ క్రీడలు



**జఫర్గడ్ ప్రతినిధి, సెప్టెంబర్ 3,(తరంగాలు):** మండలం లోని కూనూరు ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలోబుధవారం రోజున ప్రారంభమై జఫర్గడ్ మండల స్థాయి స్కూల్ గేమ్స్ గురువారం రోజున ముగిసినట్లు ఎస్ జి ఎఫ్ సెక్రటరీ ఆకుల సాయికుమార్ తెలిపారు.ముఖ్యఅతిథిగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహమ్మద్ పర్వాజ్ హాజరై ఎస్ జి ఎఫ్ క్రీడా పతాకాన్ని అవనతం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జఫర్గడ్ మండలం పక్షాన జనగామ జిల్లాలో ఆడి ఉత్తమ ప్రతిభను కనబరిచి జిల్లా రాష్ట్ర,జాతీయస్థాయిలో ఎంపిక కావాలని క్రీడాకారులనుద్దేశించి మాట్లాడారు. గెలుపు ఓటములు సహజమని ప్రస్తుతం ఎంపిక కాని వారు వచ్చే పోటీల్లో బాగా ఆడి ఎంపికై ముందుకెళ్లాలని హితువు పలికారు.నేడు బాలుర విభాగంలో 14 ఏ 17 సంవత్సరాల వారు సెలక్షన్స్ లో పాల్గొన్నారు. మండలంలోని వివిధ పాఠశాలల నుండి 160 మందికి పైగా బాలురు పాల్గొన్నారు. కబడ్డీ,కోకో,వాలీబాల్ క్రీడలందు ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఎంపిక చేసినట్లు ఫిజికల్ డైరెక్టర్ సాయికుమార్ తెలిపారు.ఎంపికైన బాల బాలికలు ఈనెల 10,11 తేదీలలో జనగామ జిల్లా సెలక్షన్స్ కు వెళ్లాల్సి ఉంటుంది. వివిధ క్రీడాంశాలలో సీనియర్ జూనియర్ బాలబాలికల జట్లు మరియు అథ్లెటిక్స్ విభాగంలో మరికొంతమంది మొత్తంగా జఫర్గడ్ మండలం నుండి 150 మంది క్రీడాకారులకు పైగా ఎంపిక చేసినాము. వీరు మండలానికి ప్రాతినిధ్యం వహిస్తూ జనగామ జిల్లాలో పోటీ పడాల్సి ఉంది.ఇట్టి కార్యక్రమంలో పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు రామమూర్తి, రమేష్ బాబు, సోషల్ వర్కర్ పల్లె రాజిరెడ్డి, వ్యాయామ విద్య రాష్ట్ర రిసోర్స్ పర్సన్ డాక్టర్ వంశీకృష్ణ, హరిత,శ్రీధర్ మహాలక్ష్మి శ్రీలత రాజు శ్రీనాథ్ గోపు నరేష్, వాలీబాల్ కోచ్ చందా సాంబరాజు క్రీడాకారులు క్రీడాభిమానులు పాల్గొన్నారు.



జాతీయ దిన పత్రిక
# తరంగాలు
THARANGALU DAILY NEWS
శుక్రవారం, 04 సెప్టెంబర్ , 2026


## ఊకే శిరీష మృతికి కారకులైన దుర్మార్గుడిని ఎన్కౌంటర్ చేయాలి

- ఊకే శిరీష ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ కొవ్వొత్తుల ర్యాలీ
- ర్యాలీలో పాల్గొన్న ఆదివాసి సంఘాల నాయకులు.




**ఇల్లందు ప్రతినిధి, సెప్టెంబర్ 3, ( తరంగాలు):** ఇల్లందు పట్టణ, బాలాజీ నగర్ పంచాయతీలో సాయంత్రం 6:00 గంటలకు ఓకే శిరీష ఆత్మకు శాంతి చేకూ రాలని కోరుతూ కొవ్వొత్తుల ర్యాలీ ఆదివాసి సంఘాల నేతల ఆధ్వర్యంలో నిర్వహిం చడం జరిగింది. ఈ సందర్భంగా ఆదివాసీ నాయకులు పెండకట్ల యాకయ్య, గ్రామ పెద్దలు దొర, పటేళ్లు మాట్లాడుతూ, ఆదివా సి కుటుంబంలో పుట్టి ఉన్నత చదువులు చదువుకొని జీవనోపాధి కోసం నర్స్ వృత్తిని చేపట్టిన ఆదివాసి బిడ్డ ఊకే శిరీషను అత్యాచారం చేసి, హత్య చేసిన నిందితున్ని ఎన్కౌంటర్ చేయాలని ఆదివాసి సమాజం తరఫున ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిర్భయ చట్టాలు అమల్లో ఉన్నప్పటికీ ఇలాంటి దారుణాలు పునరావృతం అవుతూనే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.. నిందితుడిని ఎన్కౌంటర్ చేయాలని ... ఆదివాసీ ఆడబిడ్డలకు రక్షణ కల్పించాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ నాయకులు, గ్రామాలలోని మహిళలు, యువత, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి ఎక్కడ జరిగిందో చూపించాలి

- కమర్తపు మురళి గ్లోబల్ ప్రచారం మానుకోవాలి
- మాజీ కార్పొరేటర్ పసుమర్తి రామ్మోహన్



**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో :** ఖమ్మం నగరం 36వ డివిజన్లో జరుగుతున్న అభివృద్ధి పనులపై కాంగ్రెస్ నాయకులు కమర్తపు అసత్య ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని ఇప్పటికైనా త్రీ టౌన్ పై అతను చేస్తున్న గ్లోబల్ ప్రచారం గత కొద్దిరోజులుగా కమర్థపు మురళి పొట్టి శ్రీరామ రోడ్డు, డివిజన్ అభివృద్ధిపై చేసిన వ్యాఖ్యలకు మాజీ కార్పొరేటర్ పసుమర్తి రామ్మోహన్ స్పందించారు. తమ డివిజన్ పరిధిలో రోడ్లు, కాలువలు, వీధి దీపాలు తదితర మౌలిక వసతుల పరిస్థితి అధ్వానంగా ఉందని ఆరోపించారు. పొట్టి శ్రీరామ రోడ్డు విస్తరణ కోసం కమిషనర్ను కలిసి స్థానికులను ఒప్పించింది నేను శివాలయం దగ్గర నుండి హర్కార బావి దాదాపుగా 180 ఇల్లు అందరితో మాట్లాడి దాదాపుగా 78 డాక్యుమెంట్లు కమిషనర్ కి అందజేయడం జరిగింది.తరువాత అధికారులు వచ్చి రోడ్డు విస్తరణకు కొలతలు వేశారని తెలిపారు ఆ తర్వాత వారి స్వార్థం కోసం అక్కడ ఉన్న అధికార పార్టీ నాయకుడు రెండుసార్లు వాళ్లతో మీటింగ్ పెట్టి వారిని పక్కదోవ పట్టించి వారి వెనక ఉండి ఇంటికి ఐదు వేల రూపాయలు తీసుకొని కాలువలు ధ్వంసం చేశారు . కార్పొరేషన్ కాలవల్ని ఎలా ఎలా ప్రైవేట్ వ్యక్తులు ధ్వంసం చేస్తారని, ఆరోజు పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ ఇవ్వడం కూడా జరిగింది.మా డివిజన్లోని అన్ని ప్రాంతాల్లో ప్రాంతంలోని కాలువలు మున్సిపాలిటీకి సంబంధించినవేనని, ప్రైవేటు వ్యక్తులు వాటిని ఆక్రమిస్తే చర్యలు తీసుకోవాలని కోరారు.స్మార్ట్ డ్రైనేజీ పేరుతో ఏడాది క్రితం శిలాఫలకం ఏర్పాటు చేసినప్పటికీ ఇప్పటి వరకు పనులు ముందుకు సాగలేదన్నారు. 2025 ఆగస్టు 14న మంత్రి శంకుస్థాపన చేసిన కాలువ పనులు కూడా పూర్తికాలేదని, రైల్వే శాఖ నుంచి రూ.2 కోట్ల నిధులు వచ్చినా ఫలితం కనిపించడం లేదని విమర్శించారు.బ్రహ్మంగారి గుడి సమీపంలోని రోడ్డు పరిస్థితి, ఆంధ్రా బ్యాంకు నుంచి వైన్ షాపు వరకు రోడ్లు, డ్రైనేజీ సౌకర్యాల లేమిపై ఆవేదన వ్యక్తం చేశారు. వీధి దీపాల కోసం పలుమార్లు కోరినా స్పందన లేదని, 60 స్తంభాల ఏర్పాటుకు కమిషనర్కు లేఖ ఇచ్చినా ఎస్టిమేట్ దశలోనే పనులు నిలిచిపోయాయని తెలిపారు.వరద సాయం అందలేదని ఆరోపణ ఎస్పార్క్, పీసీకే తోట ప్రాంతాల్లో మధ్యతరగతి కుటుంబాలు అధికంగా నివసిస్తున్నాయని, వరద సాయం కోసం 168 మంది దరఖాస్తు చేసుకున్నప్పటికీ ఒక్క చెక్కు కూడా రాలేదని రామ్మోహన్ ఆరోపించారు.

గతంలో మంత్రి అజయ్కుమార్ హయాంలో గాంధీచౌక్ నుంచి ఎంఆర్వో కార్యాలయం మీదుగా నయాబజార్ వరకు యూడీఎఫ్ నిధులతో రోడ్డు అభివృద్ధి జరిగిందని గుర్తు చేశారు. అలాగే మా మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆధ్వర్యంలో 23 లక్షల లీటర్ల సామర్థ్యం ఖమ్మం లో బాహుబలీ వాటర్ ట్యాంక్ నిర్మాణం జరిగిందన్నారు. పిల్లి చిన్నట్టు తోట, పీసీకే తోట ప్రాంతాల్లో రూ.90 లక్షలతో రోడ్లు, కాలువల పనులకు అనుమతులు తీసుకొచ్చినట్లు తెలిపారు.వ్యక్తిగత విమర్శలు సరికాదు మురళి వ్యాఖ్యలపై స్పందిస్తూ ముందుగా డివిజన్ పరిస్థితి, గతంలో జరిగిన అభివృద్ధి గురించి తెలుసుకోవాలని సూచించారు. గత ప్రభుత్వ హయాంలో మంత్రి పక్కన ఉండి రెండుసార్లు పట్టణ అధ్యక్షుడిగా పనిచేసిన వారు ఇప్పుడు అభివృద్ధిపై మాట్లాడటం సరికాదన్నారు. పార్టీ పరంగా ఎవరికి ఏ అభిప్రాయం ఉన్నా, అయితే వ్యక్తిగతంగా అనుచిత వ్యాఖ్యలు చేస్తే తగిన విధంగా స్పందిస్తానని హెచ్చరించారు.గాంధీచౌక్ ఖమ్మం నగరానికి గుండెకాయ వంటిదని,అలాంటి ప్రధాన ప్రాంతంలో రోడ్లు, డ్రైనేజీ, వీధి దీపాల సమస్యలు ఉండటం బాధాకరమన్నారు. తమ ప్రాంత ప్రజలు చీకట్లో జీవిస్తున్నారని, కనీసం వీధి దీపాలు, రోడ్లు, డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాలు కల్పించకుండా అభివృద్ధి జరిగిందని ఎలా చెబుతున్నారని ప్రశ్నించారు.మైనారిటీ సోదరులు తమ స్థలాలకు సంబంధించిన సమస్యలు ఉన్నాయని చెప్పినప్పుడు వారిని కూర్చోబెట్టి సమస్యను పరిష్కరించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. త్రీటౌన్ పోలీస్ స్టేషన్ వెనుక దాబాల బజార్ రోడ్డులోని వాసవి గార్డెన్ నుంచి ముందున్న ప్రాంతం వరకు సరైన రోడ్డు, తారు, వీధి దీపాలు లేవని తెలిపారు.ఇందిరమ్మ చీరల పంపిణీపై ఫిర్యాదు ఇతర డివిజన్లలో ఇందిరమ్మ చీరల పంపిణీ జరుగుతున్నప్పటికీ తమ డివిజన్లో నిలిపివేయడంతో గ్రీవెన్స్ డే సందర్భంగా కలెక్టర్కు ఫిర్యాదు చేశానన్నారు.జూబ్లీ క్లబ్లో చీరలను నిల్వ ఉంచిన విషయం ఫొటోలతో కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా, వెంటనే యూనిట్ ప్రారంభించి పంపిణీ చేయాలని ఆదేశించినట్లు మాజీ కార్పొరేటర్ పసుమర్తి రామ్మోహన్ తెలిపారు.

## ఇంటిని కూల్చి కబ్జా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

- విలేకరుల సమావేశంలో బాధితులు పోతనబోయిన నాగరాజు



**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో** : రఘునాథపాలెం మండలం ఎంపీడీవో కార్యాలయం పక్కన తమకు చెందిన 1500 గజాల ఇంటి స్థలం ఉంది. సర్వేనెంబర్ 20/ఆ/20/ఇ/20/ఈ లో ఇంటి నెంబర్ 7-173 లో ఇల్లు ఉంది. ఈ స్థలాన్ని కబ్జా చేసేందుకు కొందరు వ్యక్తులు ప్రయత్నిస్తున్నారని,అటువంటి వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధితులు పోతనబోయిన నాగరాజు విజ్ఞప్తి చేశారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో నాగరాజు మాట్లాడుతూ.. 2006 నుండి 2026 వరకు నలుగురు వ్యక్తులు వరుస క్రమంలో విక్రయాలు జరిపారని, వాటి లింకు డాక్యుమెంట్లతో పాటు అన్ని అర్హతలు గల డాక్యుమెంట్తో గత సంవత్సరం 2025లో అట్టి స్థలాన్ని తాము కనుగోలు చేశామని, ఈ స్థలంతో ఎటువంటి సంబంధం లేని వ్యక్తులు ముద్రబోయిన వెంకటేష్, చిక్కుల రామయ్య, బానోత్ ప్రవీణ్ అలియాస్ బాలు అనే వ్యక్తులు సెప్టెంబర్ 1, 2026న అర్ధరాత్రి జెసిపి సహాయంతో ఇంటిని కూల్చి వేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంట్లో ఉన్న కుటుంబ సభ్యులను భయభ్రాంతులకు గురిచేసి చంపుతామని బెదిరించారని ఆరోపించారు. జరిగిన ఘటనపై రఘునాథపాలెం పోలీసులకు ఫిర్యాదు చేశామని, కేసు నమోదు అయినా కూడా వారి ఆగడాలు ఆగడంలేదని నిత్యం బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఇట్టి విషయంపై పూర్తిస్థాయి విచారణ జరిపి మాకు న్యాయం చేయాలని జిల్లా అధికారులను వేడుకుంటున్నారు. ఈ విలేకరుల సమావేశంలో ఈగ పూర్ణ, కేతు మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల పాలనపై సంబురాలు





**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో :** జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ అధ్యక్షతన జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యవర్గ సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ 1000 రోజుల పాలనపై బి ఆర్ ఎస్ పార్టీ నిర్వహిస్తున్న అసత్య ప్రచారాలను తిప్పి కొట్టాలని, గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి నాయకులు ప్రజలకు మన కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలనలో ప్రజా ప్రభుత్వం చేసిన అభివృద్ధి,సంక్షేమ పథకాల అమలు తీరును ప్రజలకు వివరించాలని,అదేవిధంగా సోషల్ మీడియా వేదికగా 1000 రోజుల అద్భుతపాలనపై ప్రచారం చేయాలని తీర్మానం ప్రవేశ పెట్టగా సభ్యులు అందరూ ఏక గ్రీవంగా తీర్మానించారు.అనంతరం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జరిగిన పత్రికా విలేఖరుల సమావేశంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, అర్బన్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి లు మాట్లాడుతూ పది సంవత్సరాల దుర్మార్గ పాలనలో రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసం సృష్టించారని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహచర మంత్రివర్గ సభ్యులు ప్రజాపాలన గావిస్తూ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు చేశారని, ఈనాడు బీ ఆర్ ఎస్ ఎస్ నాయకులు 1000 రోజుల పాలనపై నిరసనలు వ్యక్తం చేయటం అతి పెద్ద విచిత్రంగా ఉందని, అదే విధంగా పదేళ్లు పాలన గావించి ఈనాడు ప్రతిపక్ష నేతగా మాత్రం ప్రభుత్వం తరపున అన్ని రకాల సౌకర్యాలు అనుభవిస్తూ 1000 రోజుల్లో జీత భత్యాలు అక్షరాల ఒక కోటి ఇరవై నాలుగు లక్షల నలభై వేల రూపాయలు తీసుకున్నారని,తనకు 57 మంది సిబ్బందిని ఇచ్చారని వీటన్నిటికి కలిపి 1000 రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వం చేసిన వ్యయం ఆక్షరాల 21 కోట్ల రూపాయలని, ఈ సౌకర్యాలు అనుభవిస్తూ ఇప్పటికీ వరకు ప్రజల పక్షాన ప్రతిపక్ష నేతగా అసెంబ్లీ లో పెదవి విప్పింది లేదని ఎద్దేవా చేశారు.1000 రోజులుగా ప్రజా ధనాన్ని అనుభవిస్తూ ప్రజల కోసం పని చేయని ప్రతిపక్షనేత తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.అనంతరం జిల్లా కాంగ్రెస్ కమిటీ, అర్బన్ జిల్లా కాంగ్రెస్ కార్పొరేషన్ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి ల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మరియు మంత్రివర్గ సహచరుల ఆధ్వర్యంలో ప్రజాపాలన 1000 రోజులు పూర్తయిన సందర్భంగా శ్రేణులతో కలిసి సంబురాలు నిర్వహించనైనది.ముందుగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ అర్బన్ జిల్లా కార్పొరేషన్ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మరియు శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న,జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు పులిపాటి వెంకయ్య, రాష్ట్ర ఓబీసీ సెల్ ఉపాద్యక్షులు వద్దెబోయిన నరసింహారావు,రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బానోత్ బాలాజీ నాయక్, జిల్లా సేవాదళ్ అద్యక్షులు సయ్యద్ గౌస్,అనుబంధ సంఘ అధ్యక్షులు బొడ్డు బొందయ్య, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, విప్లవ కుమార్, జిల్లా ఓ బి సి సెల్ ఉపాద్యక్షులు గజ్జి సూర్యనారాయణ,జిల్లా కాంగ్రెస్ నాయకులు పట్టాభి,తూములూరి లక్ష్మీ నరసింహారావు కిలారు అనిల్ కుమార్,పుచ్చకాయల సోమిరెడ్డి, కాపా సుధాకర్,ప్రభావతి రెడ్డి, రామ సహాయం హరిత రెడ్డి, దామా స్వరూప, మూడుముంతల గంగరాజు యాదవ్, రంగా జనార్ధన్,కిలారు వెంకట రమణ,బచ్చలకూర నాగరాజు,జెర్రిపోతుల అంజనీ కుమార్,కల్వకుంట్ల గోపాల్,బాణాల లక్ష్మణ్, ఏలూరి శ్రీనివాస్, పమ్మి అశోక్,మస్తాన్, బెజ్జం గంగాధర్,ప్రతిభా రెడ్డి,మద్దినేని రమేష్,బమ్మిడి శ్రీనివాస్ యాదవ్ శేషగిరి తదితరణాయకులు పాల్గొన్నారు.

## దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురు సభ్యుల ముఠాను అరెస్ట్ చేసిన వన్ టౌన్ పోలీస్




**నల్గొండ-- సెప్టెంబర్ 3, తరంగాలు :**
నల్గొండ పట్టణంలో ఆవారాగా తిరుగుతూ చెడు వ్యాసనాలకి అలవాలు పడి, జల్సాల కోసం దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురు సభ్యుల ముఠాను నల్గొండ వన్ టౌన్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్కు తరలించారు.నదీమ్ వయస్సు 25 సంవత్సరములు. షేక్ రిజ్వాన్ వయస్సు 26 సంవత్సరములు.మహమ్మద్ అబ్దుల్ సమీర్ , వయస్సు 23 సంవత్సరములు.ముగ్గురు గతం లో నేరాలు చేసి, జైలుకు వెళ్లిన చరిత్ర ఉంది.
నిందితుల నుండి రికవరు చేసిన 30 తులాల వెండి ఆభరణాలు,4 గ్యాస్ సిలిండర్లు,3 బ్యాటరీలు, 4 సెల్ ఫోన్లు,14,500 నగదునల్గొండ పట్టణం లో ఓల్డ్ సిటీ ఏరియా లో ని వివిద కాలనిలకి చెందిన నిందితులు విలాసవంతమైన జీవితానికి అలవాటుపడి, ముఠా గా ఏర్పడి, నల్గొండ పట్టణంలోని పలు ప్రాంతాలలో తాళం వేసిన ఇళ్ళని లక్ష్యంగా చేసుకుని , నల్గొండ పాతబస్తీ ఏరియాలో ఇళ్ల తాళాలు పగలగొట్టి గత రెండు నెలలుగా దొంగతనాలకు పాల్పడుతున్నారు, మాకు అందిన సమాచారం మేరకు వన్ టౌన్ పోలీసులు వీరిని అదుపులోకి తీసుకుని విచారించగా, మొత్తం 05 దొంగతనం నేరాలకు పాల్పడినట్లు నిందితులు అంగీకరించారు. దీంతో వారిని కోర్టులో హాజరుపరిచి రిమాండ్కు పంపారు.నల్గొండ డీఎస్పీ శ్రీ కె శివరాం రెడ్డి ఆదేశానుసారం, చాకచక్యంగా వ్యవహరించి నిందితులను పట్టుకున్న వన్ టౌన్ సీఐ రాజశేఖర్ రెడ్డి, ఎస్ఐలు సైదులు, వెంకట్ నారాయణలతో పాటు సిబ్బంది రబ్బానీ, సాగర్ల శంకర్, అంజద్,కిరణ్, అంజయ్యలను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీస్ అభినందించారు.